

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



ఖైరతాబాద్ బడా గణేశ్ ప్రాంగణంలో జరిగిన వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఫిలింనగర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు, కాటూరి రమేష్ తదితరులు



ఎల్లారెడ్డిగూడలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ సెంట్రల్ జోన్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, అంతారం శాంతికుమార్

# అంబేడ్కర్ ఆశయాలు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి

**ఘనంగా జయంతి ● విగ్రహాలు, చిత్రపటానికి ప్రముఖుల నివాళి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి అని పలువురు పేర్కొన్నారు. సోమవారం ఆయన జయంతి సందర్భంగా రాజకీయ ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహానికి, చిత్రపటానికి నివాళులర్పించారు.

● జోన్‌బృందం, ఆంధ్రజ్యోతి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్



కార్మికనగర్ కూడలిలో నివాళులర్పించి నినాదాలు చేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి



మార్కెట్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు



నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకుడు నర్సింహులు తదితరులు



బోరబండ బలహీనవర్గాల కాలనీలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్



ఎర్రగడ్డలోని ఆదర్శ ఫౌండేషన్ అనాథాశ్రమంలో పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న వినియోగదారుల హక్కుల ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి, నిర్వాహకులు రజిత, సంధ్య, నాయకులు రాణి, పీటర్‌పాల్, నాగరాజు తదితరులు



బేగంపేటలో నివాళులర్పించిన ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ టి.మహేశ్వరి



ఎర్రగడ్డలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి.నవీన్ యాదవ్, దూడల రవిగౌడ్, రమేష్ నాయక్, సలాం, సయ్యద్ ఇమ్రాన్, ఘంటా మల్లేష్, బేబీ, గౌస్, యాకమ్మ



యూసుఫ్‌గూడ అంబేడ్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కళ్యాణ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీజీ నాయుడు, నాయకులు ప్రశాంతి, బాలరాజు యాదవ్, బీవీ నాయుడు



కళ్యాణ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్, మాజీ కార్పొరేటర్ శ్యామ్‌ముదిరాజ్, తదితరులు



అమీర్‌పేటలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన తదితరులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, నాయకులు నర్సింగరావు, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ, ప్రభాకర్, గంటా కృష్ణ, తరుణ్, దారాసింగ్, సెబాస్టియన్ తదితరులు



బల్కంపేటలో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి తదితరులు



రహ్మత్‌నగర్ కూడలిలో దళితసంఘాల ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేస్తున్న అంబేడ్కర్ నేషనల్ కాంగ్రెస్ జాతీయ సెక్రెటరీ జనరల్ కె.గట్టయ్య



సనత్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ



ఎస్పీఆర్‌హిల్స్ రెండుబొమ్మల కూడలిలో నివాళులర్పిస్తున్న నగర కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బి.భవానీశంకర్



శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్ తదితరులు




స్నేహిత వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు మల్లాది విజయలక్ష్మి, అరుణకుమారి, సరస్వతి, కుమారి, రత్నకుమారి తదితరులు



ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ కుమార్, నాయకులు మహ్మద్ మోసిన్ ఖురేషి, నర్సింగ్‌రావు, ఖాజా పాషా, ఎన్ఎస్‌కే ఆకాష్, శివకుమార్, దీపక్ కాంబ్లే తదితరులు



ముషీరాబాద్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అరవింద్ కుమార్ యాదవ్, తదితరులు

## ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల హర్షం

**ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి జీవోను జారీ చేశారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.అరవింద్ కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ చౌరస్తాలో నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అరవింద్ కుమార్ యాదవ్ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి పటాకులు కాల్చి మాట్లాడారు. ఎస్సీ ఉప కులాల వారు మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ దళితుల చిరకాల వాంచను నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేష్, నగరకార్యదర్శి రాజ్‌దీప్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీకాంత్‌గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చారి, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, ఆర్.కల్పన యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు జెనిగె శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, మారిశెట్టి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేటలో ముగిసిన వైశాఖీ ఉత్సవాలు

**అమీర్‌పేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** అమీర్‌పేట గురుద్వార ప్రబంధక్ కమిటీ గురుద్వార ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించిన వైశాఖీ ఖల్సాపంత్ 326వ ఆవిర్భావ వేడుకలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజున కీర్తన్ దర్బార్ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని జీహెచ్‌ఎంసీ క్రీడా మైదానంలో నిర్వహించిన కీర్తన్ దర్బార్ కార్యక్రమానికి రాగి జత్తాస్‌గా ప్రసిద్ధి చెందిన సిక్కు మతగురువులు ఎస్.తేజేందర్ సింగ్, సతిందర్‌పాల్ సింగ్, గ్యాన్‌ప్రీత్‌పాల్ సింగ్, వీర్‌సింగ్ బృందం గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తూ, గురుగ్రంథ పఠనం చేస్తూ భజన కొనసాగించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన భజన అర్ధరాత్రి వరకు కొనసాగించారు. కార్యక్రమంలో గురుద్వార అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురేందర్‌సింగ్, ఉపాధ్యక్షులు లాహోర్‌సింగ్, కుశ్వంత్‌సింగ్, ఛైర్మన్ అజిత్‌సింగ్, ప్రతినిధులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత గురుద్వారలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కీర్తన్ దర్బార్ సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళల్లో గురుకాలంగర్‌గా పేర్కొనే సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.



జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తున్న సిక్కు మత గురువులు

# జోష్‌బాబు కుటుంబాన్ని ఆదుకోవాలి

**● అతడి మృతికి కారణమైన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి**

**బాలానగర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):** ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో ఐడీపీఎల్ గేటు వద్ద ఆర్టీసీ బస్సు కింద పడడంతో మృతిచెందిన జోష్‌బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అతడి మరణానికి కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ చలానాలను గాలికి వదిలేసి భౌతిక చలాన్ల పేరుతో ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తూ వారి మరణాలకు కారణమవుతున్నారని ఆరోపించారు. చలానాలను కట్టించుకునే క్రమంలో వాహనదారులను ఎక్కడ పడితే అక్కడ ఆపి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎవరైనా సరే వాహనం ఆపకుంటే హెల్మెట్ లేదా షర్టు కాలర్ పట్టుకుని లాగుతున్నారని, దీంతో వాహనాలు అదుపు తప్పి వాహనదారులు రోడ్డు ప్రమాదానికి గురై చనిపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సిబ్బంది తమ పద్ధతిని మార్చుకోవాలని హితవుపలికారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

● పగలే వెన్నెల..



బేగంపేట బ్రాహ్మణవాడి లేన్ నెంబరు.6లో పగలు వెలుగుతున్న వీధిలైటు

● బేగంపేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి)

## చెట్లకొమ్మలు నరికారు.. తొలగించడం మరిచారు..



మోడల్ కాలనీలో రోడ్డు పక్కన చెట్లకొమ్మలు

**బేగంపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** సనత్‌నగర్ డివిజన్‌లోని మోడల్ కాలనీలో ఇటీవల విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను నరికి రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లపై వేశారు. వీటిని తొలగించాలని కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ అధికారులకు విన్నవించినా తొలగించలేదు. దీంతో గాలి బాగా వీచినప్పుడు రోడ్డు పక్కన వేసిన చెట్లకొమ్మలు రోడ్డుపైకి రావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా చెట్లకొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## స్వరకర్త 'ఉషాకాంత్'కు ఘన నివాళి



ఉషాకాంత్ నృత్యం ద్వారా నివాళి అర్పిస్తున్న డాక్టర్ సుశీల శ్రీకాంత్

**బంజారాహిల్స్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** సంగీత ప్రపంచానికి ఉషాకాంత్ చేసిన సేవలు మరవలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వరకర్త ఉషాకాంత్‌కు నివాళిగా బంజారాహిల్స్ అలా లిబర్టీలో సోమవారం సంస్మరణ సభ జరిగింది. మహతి మ్యూజిక్ అకాడమీ ఉపాధ్యక్షుడు సుందర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి హృదయాన్ని కదిలించే శక్తి సంగీతానికి ఉందన్నారు. ఈ సందర్భంగా ఉషాకాంత్ కోడలు డాక్టర్ సుశీల శ్రీకాంత్ చేసిన నృత్యరూపకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో అపోలో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, ఉషాకాంత్ కుమారుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.



మాళవిక ఆనంద్‌ను సన్మానిస్తున్న తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ప్రతినిధులు

## ఉగాది వేడుకల్లో మాళవిక గానం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 12న యూఎస్ న్యూజెర్సీలో జరిగిన ఉగాది వేడుకల్లో చిక్కడపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ క్లాసికల్ సింగర్, ఆలిండియా రేడియో గ్రేడెడ్ ఆర్టిస్ట్ మాళవిక ఆనంద్ మధురంగా గానం చేశారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి మాళవిక ఆనంద్ ఆహ్వానాన్ని అందుకున్నారు. ఈనెల 9వ తేదీన అమెరికా వెళ్లిన ఆమె గానవిభావరి నిర్వహించి శ్రోతలను రంజింపచేశారు. ఈమెను నిర్వాహకులు సన్మానించారు.

## రుణం పేరుతో మోసం

**బోరబండ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** కూతురు ప్రసవం కోసం డబ్బులు అవసరమై లోన్ యాప్‌నకు ప్రయత్నించిన వ్యక్తి మోసపోయాడు. ఈ సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ ఎస్ఆర్ఆర్‌పురం సైట్-3 కాలనీకి చెందిన గుత్తికొండ వెంకటేశ్వరరావు(55) ప్రైవేట్ సంస్థలో సూపర్ వైజర్. కూతురు ప్రసవం కోసం రుణం పొందేందుకు ఆన్‌లైన్‌లో రుణయాప్‌ను సంప్రదించాడు. యాప్ నిర్వాహకులు పంపిన లింక్‌ను క్లిక్ చేసి వారు అడిగిన పత్రాలన్నీ సమర్పించాడు. వివిధ కారణాలు చూపి దశల వారీగా అతడి నుంచి రూ.12,491 చెల్లించుకున్నారు. ఇంకా రూ.4,400 కట్టాలని, అప్పుడే రుణం మంజూరవుతుందని చెప్పడంతో తాను పనిచేస్తున్న సంస్థ యజమానికి విషయం తెలియజేశాడు. రుణయాప్ నిర్వాహకులు మోసం చేస్తారని ఆయన ఇచ్చిన సలహామేరకు బాధితుడు వెంకటేశ్వరరావు బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కాచిగూడలో మహిళ అదృశ్యం



సంధ్య

**బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** భర్తతో గొడవపడిన భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేటకు చెందిన శ్రీను భార్య సంధ్య(32)తో కలిసి రత్నానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదేరోజు రాత్రి భార్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భర్త సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మన్ మృతి

**బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మన్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాచిగూడ పీఎస్ ఎస్ఐ పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేటకు చెందిన సుభాష్(48) కుత్బీగూడలో ఇంటి యజమాని వినోద్ నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి వాచ్‌మన్‌గా చేస్తున్నాడు. ఈనెల 7న ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడి గాయాలపాలైన విషయం విధితమే. అతడిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి.రవికుమార్ తెలిపారు.



మోడల్ కాలనీలో రోడ్డు పక్కన చెట్లకొమ్మలు

## చెట్లకొమ్మలు నరికారు.. తొలగించడం మరిచారు

**బేగంపేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** సనత్‌నగర్ డివిజన్‌లోని మోడల్ కాలనీలో ఇటీవల విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను నరికి రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లపై వేశారు. వీటిని తొలగించాలని కాలనీవాసులు జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించినా తొలగించలేదు. దీంతో గాలి బాగా వీచినప్పుడు రోడ్డు పక్కన వేసిన చెట్లకొమ్మలు రోడ్డుపైకి రావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా చెట్లకొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతిభ అవార్డు అందుకున్న సహస్ర

**అడ్డగుట్ట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) :** తుకారాంగేట్‌కు చెందిన కూకుట్ల సంతోష్ కుమార్ కుమార్తె సహస్రకు ప్రతిభ అవార్డు దక్కింది. గత ఏడాది డిసెంబరు 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యం ప్రదర్శనలో సహస్రకు వరల్డ్ రికార్డు ప్రతిభ అవార్డును దక్కించుకున్నారు. నృత్య భారతి అకాడమీ(హైదరాబాద్)లో శిక్షణ తీసుకున్న సహస్ర తనదైన శైలిలో వరల్డ్ రికార్డు ప్రతిభ అవార్డును గురూజీ పసుమర్తి శేషబాబు చేతుల మీదుగా అందుకున్నారు.



గురూజీ శేషుబాబు చేతుల మీదుగా ప్రతిభ పత్రాన్ని అందుకుంటున్న సహస్ర



పూజల్లో పాల్గొన్న భక్తులు

## ఘనంగా మలయాళ నూతన సంవత్సరం

**చిలకలగూడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** మలయాళీయుల నూతన సంవత్సరం విషను మెట్టుగూడ అయ్యప్ప ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించడంతో వారికి నూతన సంవత్సరం చింగం నెలతో ఆరంభమవుతుంది. ఉదయం పూజలు నిర్వహించి ఐదువేలమంది భక్తులకు ఒక రుపాయి నాణెం కానుకగా అందజేశారు. భక్త సమాజం అధ్యక్షుడు కే.పీ.రవీంద్రన్, ప్రధాన కార్యదర్శి కే.పీ.సీ.నాయర్, కోశాధికారి గంగాధరన్, సదాశివన్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌ను చేయాలి

● **దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ. గాలి వినోద్ కుమార్**

**తార్నాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) :** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌ను కేంద్రం ప్రకటించడమే 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్‌కు మనం అందించే నిజమైన నివాళి అని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొ.గాలి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం తార్నాకలోని దక్షిణాది జేఏసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1955లో ఉత్తరభారత ఆధిపత్యానికి వ్యతిరేకంగా దేశంలో అతి పెద్ద రాష్ట్రాలైన యూపీ, బీహార్ ఎంపీలను విభజించి మూడుకోట్ల జనాభాతో ఒక రాష్ట్రం చేయాలని, ఉత్తరాదికి ఢిల్లీని, దక్షిణాదికి హైదరాబాద్‌ను దేశ రాజధానులుగా చేయాలని మొదటి రాష్ట్రాల విభజన కమిషన్‌కు అంబేడ్కర్ సూచించారని గుర్తుచేశారు. 70 ఏళ్ళు గడిచినా ఆయన ఆశయం నెరవేరలేదని, ఇప్పటికైనా కేంద్రం హైదరాబాద్‌ను దేశ రెండో రాజధానిగా ప్రకటించి దక్షిణాది ప్రజల సుదీర్ఘ కోరికను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. గాలి వినోద్ కుమార్

## కాచిగూడలో మహిళ అదృశ్యం

**బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** భర్తతో గొడవపడిన భార్య అదృశ్యమైంది. ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యపేటకు చెందిన శ్రీను భార్య సంధ్య(32)తో కలిసి రత్నానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదేరోజు రాత్రి భార్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భర్త సోమవారం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సంధ్య

## లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మన్ మృతి

**బర్కత్‌పుర, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** లిఫ్ట్ గుంతలో పడి గాయాలైన వాచ్‌మెన్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాచిగూడ పీఎస్ ఎస్ఐ పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేటకు చెందిన సుభాష్ (48) కుత్బీగూడలో ఇంటి యజమాని వినోద్ నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి వాచ్‌మెన్‌గా చేస్తున్నాడు. ఈ నెల 7న ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడి గాయాలపాలైన విషయం విదితమే. అతన్ని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి.రవికుమార్ తెలిపారు.

## రుణం పేరుతో మోసం

**బోరబండ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** కూతురు ప్రసవం కోసం డబ్బులు అవసరమై లోన్ యాప్‌నకు ప్రయత్నించిన వ్యక్తి మోసపోయాడు. ఈ సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్-3 కాలనీకి చెందిన గుత్తికొండ వెంకటేశ్వరరావు(55) ప్రైవేట్ సంస్థలో సూపర్ వైజర్. కూతురు ప్రసవం కోసం రుణం పొందేందుకు ఆన్‌లైన్‌లో రుణయాప్‌ను సంప్రదించాడు. యాప్ నిర్వాహకులు పంపిన లింక్‌ను క్లిక్ చేసి వారు అడిగిన పత్రాలన్నీ సమర్పించాడు. వివిధ కారణాలు చూపి దశల వారీగా అతడి నుంచి రూ.12,491 చెల్లించుకున్నారు. ఇంకా రూ.4,400 కట్టాలని, అప్పుడే రుణం మంజూరవుతుందని చెప్పడంతో తాను పనిచేస్తున్న సంస్థ యజమానికి విషయం తెలియజేశాడు. రుణయాప్ నిర్వాహకులు మోసం చేస్తారని ఆయన ఇచ్చిన సలహా మేరకు బాధితుడు వెంకటేశ్వరరావు బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బన్సీలాల్‌పేట్‌లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ



పద్మారావునగర్ డివిజన్‌లో కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

# అంబేడ్కర్‌కు ఘన నివాళి

**సికింద్రాబాద్, బౌద్ధనగర్, చిలకలగూడ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** భారత రాజ్యాంగ సృష్టికర్త, అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని వక్తలు ఉద్ఘాటించారు. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, దళిత సంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ టి.మహేశ్వరి



బోయినపల్లిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జక్కుల మహేశ్వర్‌రెడ్డి



జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి లాలాపేట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



బౌద్ధనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్



మెట్టుగూడలో నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్



బాలంరాయిలో డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణచారి, ముప్పిడి గోపాల్ తదితరులు



మార్కెట్ యార్డు వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, మార్కెట్ యార్డు చైర్మన్ ఆనంద్ బాబు



మెట్టుగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శాసన సభ్యుడు పద్మారావుగౌడ్



పికెట్ చౌరస్తాలో అంబేద్కర్‌కు నివాళులర్పించిన కంటోన్మెంట్ మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు వంశ తిలక్, విజయానంద్, సతీష్, టోపి శంకర్ తదితరులు



నేరేడ్‌మెట్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సుధీర్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరతోపాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. -హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)



లాలాగూడ రైల్వేస్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వి.శ్రీనివాస్



అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన



కళ్యాణ్‌నగర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, మాజీ కార్పొరేటర్

## అమీర్‌పేటలో ముగిసిన వైశాఖీ ఉత్సవాలు

**అమీర్‌పేట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** అమీర్‌పేట గురుద్వార ప్రబంధక్ కమిటీ గురుద్వార ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించిన వైశాఖీ ఖల్సాపంత్ 326వ ఆవిర్భావ వేడుకలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజున కీర్తన్ దర్బార్ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమీర్‌పేట దరంకరం రోడ్డులోని జీహెచ్ఎంసీ క్రీడా మైదానంలో నిర్వహించిన కీర్తన్ దర్బార్ కార్యక్రమానికి రాగి జత్తాస్‌గా ప్రసిద్ధి చెందిన సిక్కు మతగురువులు ఎస్.తేజేందర్ సింగ్, సతిందర్‌పాల్ సింగ్, గ్యాన్‌ప్రిత్‌సాల్ సింగ్, వీర్ సింగ్ బృందం గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తూ, గురుగ్రంథ పఠనం చేస్తూ భజన కొనసాగించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన భజన అర్ధరాత్రి వరకు కొనసాగించారు. కార్యక్రమంలో గురుద్వార అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురేందర్‌సింగ్, ఉపాధ్యక్షులు లాహోర్‌సింగ్, కుశ్వంత్‌సింగ్, చైర్మన్ అజిత్‌సింగ్, ప్రతినిధులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత గురుద్వారలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కీర్తన్ దర్బార్ సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళల్లో గురుకాలంగర్‌గా పేర్కొనే సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.



జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో గుర్బాణీ కీర్తనలు ఆలపిస్తున్న సిక్కు మత గురువులు

## రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించాలి

● **ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి**

**ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును మరింత పొడగించాలని ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పి.శ్రీధర్‌చారి డిమాండ్ చేశారు. సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్హులైన దరఖాస్తుదారులు వివి ధ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో తహసీల్దార్ కార్యాలయాలలో ఇబ్బందులు ఏర్పడుతున్నందున్న దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని కోరారు. ముఖ్యంగా పండుగలు, సెలవు దినాలు అధికంగా రావడం వల్ల ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్రజాప్యం జరిగిందన్నారు. ఇప్పటికే వందలాది మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోలేక ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 14 వరకే విధించిన గడువును పెంచేందుకు పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక మంది ముషీరాబాద్, అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ధ్రువపత్రాల కోసం తిరుగుతున్నారని పేర్కొన్నారు.



ముషీరాబాద్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.అరవింద్ కుమార్ యాదవ్, తదితరులు

## ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల హర్షం

**ముషీరాబాద్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి జీవోను జారీచేశారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.అరవింద్ కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ చౌరస్తాలో నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన అరవింద్ కుమార్ యాదవ్ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి పటాకులు కాల్చి మాట్లాడారు... ఎస్సీ ఉప కులాల మూడు దశాబ్దాల కాలం నుంచి చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ దళితుల చిరకాల వాంఛను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేష్, నగరకార్యదర్శి రాజ్‌దీప్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీకాంత్‌గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చారి, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్ ఆర్ కల్పన యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు జెనిగె శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, మారిశెట్టి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బను ఇలా నివారించవచ్చు

● **డాక్టర్.సుష్మ(జనరల్ ఫిజిషియన్)**



**చిలకలగూడ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):** సూర్యభగవానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. దీంతో ఉద్యోగరీత్యా, వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా బయటకు వెళితే వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వడదెబ్బ నివారణకు పుష్కలంగా నీరు త్రాగటం, తగు జాగ్రత్తలు తీసుకుంటే నివారించవచ్చునని లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న జనరల్ ఫిజిషియన్ డాక్టర్. సుష్మ తెలిపారు. ఎండ తీవ్రత, వడదెబ్బ నుంచి కాపాడుకోవడానికి సలహాలు, సూచనలు తెలిపారు.

- వదులుగా ఉండే లేతరంగు దుస్తులు ధరించండి
- తలను టోపి, గొడుగుతో రక్షణ కల్పించాలి
- దాహం వేయకపోయిన తరచుగా నీరు తాగుతుండాలి.
- భారీగా శారీరక శ్రమ పనులు మానుకోవాలి
- పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకోవాలి.
- కళ్లు తిరగటం, అధికంగా చెమటలు పట్టడం, స్పృహ తప్పటం వంటి లక్షణాలు వుంటే వెంటనే డాక్టరును సంప్రదించాలి.



అంబేద్కర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తదితరులు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కేంద్రం కృషి

● **కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**తార్నాక, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):** అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రధాని నాయకత్వంలో కేంద్రం కృషి చేస్తుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేడ్కర్ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో తార్నాకలోని చింతల్ బస్తీలో అంబేడ్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రితో పాటు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి హాజరై అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ అంబేడ్కర్ విలువలతో కూడిన విధానాలను, ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బిజేపీ జిల్లా అధ్యక్షుడు భరత్, వెంకటేశ్ గౌడ్, కరుణాకర్, లక్ష్మణ్, వీరన్న, రాముపర్మ తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగనున్న నేపథ్యంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ నాయకులతో డివిజన్ అధ్యక్షుడు అతెల్లి శ్రీనివాస్‌గౌడ్. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు అరుణ గౌడ్, మల్లిఖార్జున్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, గణేష్, ఉపాధ్యక్షులు నర్సింగం సతీష్, నాయకులు తాండ్ర రాజు, జనార్ధన్, కోటి, నర్సింగరావు, రాజు, శివ, లావణ్య, చందు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. - (రాంగోపాల్‌పేట్ - ఆంధ్రజ్యోతి)

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**అడ్డగుట్ట, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) :** సికింద్రాబాద్‌లోని ఓ ఆలయం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గోవింద్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోని పాండురంగ విఠల్‌స్వామి ఆలయ సమీపంలో గుర్తుతెలియని 38 ఏళ్ల వ్యక్తి సోమవారం ఆలయం వద్ద చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని తెలిపారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే 8712661249 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి